


# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com

ఫోన్ : 0891- 2844000

జులై 10- 16, 2022

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan | సంపుటి : 1 | సంచిక : 23 | పేజీలు : 8


థేంక్యూ సీఎం సర్

## ముఖ్యమంత్రికి ఏయూ విద్యార్థుల ఘన స్వాగతం




వార్త 2 లో



ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహించిన వాహన మిత్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి హెూదాలో తొలిసారిగా ఆంధ్రా యూనివర్సిటీకి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి స్వాగతం పలుకుతూ ఏయూలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయనకు వివరించారు. ఈ కార్యక్రమంలో వీసీ తో పాటు ఏయూ ఈసీ మెంబర్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్ పాల్గొన్నారు.

-ఏయూ న్యూస్



## పరస్పర సహకారంతో ముందుకు సాగుదాం

### ఆస్ట్రేలియా మినిస్టర్ ఫర్ లోకల్ గవర్నమెంట్ డేవిడ్ టెంపుల్‌మేన్

**ఏయూ న్యూస్ , జూలై :** పరస్పర సహకారం, భాగస్వామ్యంతో ముందుకుసాగుదామని వెస్టన్ ఆస్ట్రేలియా మినిస్టర్ ఫర్ లోకల్ గవర్నమెంట్ డేవిడ్ టెంపుల్‌మేన్ అన్నారు. జూలై 16 సాయంత్రం యూనివర్సిటీ ఆఫ్ వెస్టన్ ఆస్ట్రేలియా వీసీ డాక్టర్ అమిత్ చక్మాతో కలసి ఏయూను సందర్శించారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి,

మిగతా 7 వ పేజీలో

## టార్గెట్ బాల్ క్రీడాకారుల ఎంపిక

### పోటీలను ప్రారంభించిన ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత



ఆంధ్ర విశ్వవిద్యాలయం పురుషులు, మహిళల టార్గెట్ బాల్ యూనివర్సిటీ జట్ల ఎంపికను జూలై 14న రెక్టార్ ఆచార్య కె. సమత ఏయూ గోల్డెన్ జూబ్లీ క్రీడా మైదానంలో బాల్ త్రో చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏయూ వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ ఎన్. విజయమోహన్, విభాగం హెడ్ డాక్టర్ ఎ.పల్లవి, ఏయూ ఎడ్యుకేషన్ విభాగం హెడ్ ఆచార్య షారోన్ రాజు, డాక్టర్ జయలక్ష్మి, డాక్టర్ వాసుదేవరాజు ఎల్‌బి.కళాశాల పీడీ డాక్టర్ వై శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వార్త 8 వ పేజీలో

## ఘనంగా పద్మభూషన్ డాక్టర్ కె.ఎల్.రావు జయంతి



**ఏయూ న్యూస్ , జూలై :** నీటి పారుదల, విద్యుత్ ప్రాజెక్టుల రూపకల్పనకు డాక్టర్ కె. ఎల్.రావు చేసిన కృషి ప్రశంశనీయమని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి అన్నారు. జూలై 15న విశాఖపట్నం లోకల్ చాప్టర్‌లోని ఆంధ్రా యూనివర్సిటీ కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్, ఇండియన్ జియోటెక్నికల్ సొసైటీ సివిల్ ఇంజినీరింగ్

మిగతా 3 వ పేజీలో

# ముఖ్యమంత్రికి ఏయూ విద్యార్థులు ఘన స్వాగతం




## ప్రభుత్వ సంక్షేమ పథకాలకు కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు చిరునవ్వుతో విద్యార్థులను పలకరించిన ముఖ్యమంత్రి

**ఏయూ న్యూస్, జూలై :** ఆంధ్రవిశ్వ విద్యాలయం వేదికగా ఏయూ ఇంజి నీరింగ్ క్రీడా మైదానంలో వాహనమిత్ర పథకం ప్రారంభించేందుకు జూలై 15న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా ఏయూ, అనుబంధ కళాశాలల ఇంజనీ రింగ్ విద్యార్థులు సుమారు 5వేల మంది అపూర్వ స్వాగతం పలికారు. విద్యారంగంలో సంస్కరణలు తీసుకు వస్తూ, ఉన్నత విద్యను పేదలకు సైతం చేరువ చేస్తున్న తమ ప్రియతమ ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి హృదయ పూర్వక స్వాగతం పలికారు. అమ్మ ఒడి, విద్యా దీవెన వసతి దీవెన వంటి సంక్షేమ పథకాలను నిర్వహిస్తూ విద్యావంతుల సంఖ్యను పెంపొందించ డానికి కృషిచేస్తున్న ముఖ్య మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్య మంత్రి కాన్వాయ్ ఏయూలో ప్రవేశించిన దగ్గరనుంచి సభావేదికకు వెళ్లే వరకు విద్యార్థులు థాంక్యూ సిఎం అంటూ ప్లకార్డులతో స్వాగతం పలికారు. రోడ్డు పక్కనే నిలబడి ముఖ్యమంత్రికి చిరునవ్వు తో స్వాగతం పలికారు.

విద్యార్థుల అపూర్వస్వాగతానికి ముగ్ధులైన ముఖ్య మంత్రి కాన్వాయ్ వేగాన్ని తగ్గించి నెమ్మదిగా విద్యార్థులను చిరునవ్వుతో పల కరిస్తూ కదిలారు. తమ అభిమాన నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డిని చూసిన విద్యార్థులు జై జగన్ అంటూ నినాదాలు చేశారు.

---

ఏయూఇఇటి - 2022కి

## 3,635 దరఖాస్తులు

**5 కోర్సుల్లో 510 సీట్లు భర్తీకి చర్యలు**

**ఈ నెల 17న ప్రవేశ పరీక్ష**

**డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ ప్రొఫెసర్ డి.ఎ.నాయుడు**



**ఏయూ న్యూస్, జూలై :** ఆంధ్ర విశ్వవిద్యాలయం నిర్వహించే ఏయూఇఇటి - 2022 ప్రవేశ పరీక్ష జూలై 17న ఉదయం 9.30 నుండి 11 గంటల వరకూ నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ ప్రొఫెసర్ డి.ఎ. నాయుడు తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షకు 3,635 దరఖాస్తులు వచ్చాయని, ఈ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులు బీటెక్ + ఎంటెక్ డ్యుయల్ డిగ్రీ లో అడ్మిషన్స్ కల్పిస్తామన్నారు. ర్యాంకుల ఆదారంగా విద్యార్థులకు అడ్మిషన్లు లభిస్తాయని తెలిపారు. బీటెక్, ఎంటెక్‌లలో 5 విభాగాలలో 510 సీట్లు విద్యార్థులకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వివాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, గుంటూరు, తిరుపతి, కడపలలో విద్యార్థులు ప్రవేశ పరీక్ష రాసేందుకు సెంటర్లు ఏర్పాటు చేశామని ప్రొఫెసర్ డి.ఎ.నాయుడు తెలిపారు.

---




## ఏయూలో చదువుకోవడం నా అదృష్టం



డి. రఘురామరెడ్డి

**ఏయూ న్యూస్, జూలై :** ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థి ఏయూ కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్ అటానమస్ బి.ఇ. ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ 1966లో పూర్తి చేశారు. బి.ఇలో ప్రథమ స్థానంతో పాటు డిస్టెన్షన్ సాధిం చారు. 1968లో ఆర్ఇసి వరంగల్‌లో ఎం.ఇ డిగ్రీ చేశారు. 1983లో చెన్నై ఐఐటీలో పీహెచ్‌డీ పట్టా పొందారు. ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ ఇండియా సీనియర్ మెంబర్‌గాను, ఏ రీసెర్చ్ ఫెలో షిప్ అవార్డు, అలగ్జాండర్ వాన్, హామ్‌బాల్ట్ ఫౌండేషన్ జర్మనీ నుండి ఫెలో షిప్ అందుకున్నారు. 1989 - 91 డీఎఫ్‌జీ జర్మనీ ఫెలో షిప్ వచ్చింది. 50 రీసెర్చ్ పేపర్లు పబ్లిష్ అయ్యాయి. అలాగే ఐఇఇఇ అంతర్జాతీయ పరిశోధన పత్రాలు ప్రచురించ బడ్డాయి. అలాగే పీజీ కోర్సు ఎలక్ట్రికల్ సర్క్యూట్‌లు, నెట్ వర్కులు, కొలతలు, డిజిటల్ ఫిల్టర్లు, డిజిటల్ సిగ్నల్ ప్రొసెసిం గ్, డిజిటల్ కంట్రోల్ సిస్టమ్, కంప్యూటర్ ఫండమెంటల్స్, కంప్యూటర్ ప్రోగ్రామింగ్ మైక్రో ప్రొసెసర్లు, ఇమేజి ప్రొసెసింగ్ కోర్సుల్లో ఉత్తీర్ణత సాధించారు.

**అనుభవం :** 1969లో హైదరాబాద్ ఏపీఎస్ఈబీ జూని యర్ ఇంజినీర్‌గా బాధ్యతలు స్వీక రించారు. అసోసియేట్ లెక్చరర్ ఆర్ఇసి కాలికట్ ఎలక్ట్రికల్ ఇంజి నీరింగ్ ఫ్యాకల్టీగా పనిచేశారు. లెక్చరర్ ఇన్ ఫ్యాకల్టీ 1971-75 వరకూ పనిచేశారు. అనంతరం 1975-83 వరకూ ఎస్‌వీ యూని వర్సిటీ తిరుపతి ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ ఫ్యాకల్టీ గాను, అలాగే ఎస్‌వీ యూనివర్సి టీలో రీడర్, (అసోసియేట్ ప్రొఫె సర్) పనిచేస్తుండగా 1989లో తిరుపతి కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందారు. అనంతరం మరళా 1992-97 ప్రొపె, సర్ ఇన్ ఫ్యాకల్టీగా ఎస్‌వీ యూనివర్సి టీలో బాధ్యతలు నిర్వహించారు. 1997 అక్టోబర్ నుండి 2001 జూలై వరకూ కాళహస్తి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఫౌండర్ ప్రిన్సిపాల్ గా ఎ స్‌వీ యూనివర్సిటీ నుండి డిప్యూటేషన్‌పై వెళ్లారు. అక్కడ మొదటి బ్యాచ్ గ్రాడ్యుయేషన్ పూర్తి అయ్యే వరకూ ఉండి విద్యార్థులకు క్రమశిక్షణ కలిగిన విద్యతో పాటు అకాడమిక్ పరంగా కళాశాలను అభివృద్ధి చేశా రు. అక్కడ నుండి 2001 నుండి 2005 వరకూ అనిల్ నీరుకొండ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ ఫౌండర్ ప్రిన్సిపాల్‌గా పనిచే శారు. ఇక్కడ కూడా విద్యార్థు లకు క్రమశిక్షణతో కూడిన విద్యతో పాటు, అకాడమిక్ అభివృద్ధి కళాశాలలో ప్రయోగ శాలలు కోర్సుల రూపకల్పన చేసేందుకు విశేషమైన కృషి చేశారు. ఫౌండర్ ప్రిన్సిపాల్ ఐన డి. రఘురామరెడ్డి కళాశా లకు మంచి పేరు తెచ్చారు.

ప్రొఫెసర్ రఘురామరెడ్డి జర్మనీ, యూఎస్ఏ ఫ్రాన్స్, సింగపూర్, ఇటలీ తదితర దేశాలు పర్యటించి, వివిధ సంస్థ లలో అనుభవం సంపా దించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థిగా సహకరించేం దుకు ముందుంటానని, పూర్వ విద్యార్థుల అసోసియేషన్‌తో కలసి వర్సిటీ అభివృద్ధికి సహక రిస్తానని తెలిపారు. ఇంజినీరింగ్ విద్యార్థులకు గెస్ట్ ఫ్యాకల్టీగా బోధించేందుకు సిద్ధంగా ఉన్నా నని తెలిపారు. పూర్వ విద్యార్థు లను అసోసియేషన్ కు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాద రెడ్డి ప్రోత్సాహంతో మరిన్ని కార్యక్రమాలు, తామంతా చేసేం దుకు తోడ్పడుతున్నా రని వైస్ ఛాన్సలర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

# ధ్యానం వలన మానసిక ప్రశాంతత చేకూరుతుంది



## ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. విజయలక్ష్మి

**ఏయూ న్యూస్, జూలై :** ధ్యానం వలన మానసిక ప్రశాంతత చేకూరుతుందని ఏయూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ లా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వి. విజయలక్ష్మి అన్నారు. కళాశాల ఆవరణలో ఆర్ట్‌ఫుల్ నెస్ ధ్యాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల మనసును సాంతింప చేయడానికి, దృష్టిని మెరుగు పరిచేందుకు ధ్యానం చాలా ప్రయోజన కరంగా ఉంటుందన్నారు. చదువులు దృష్ట్యా విద్యార్థులకు మానసిక ప్రశాంతత ఎంతో అవసరమని పేర్కొన్నారు. యోగా అంటే శారీరక కదలికలు(ఆశనాలు) శ్వాశ ప్రక్రియ అని మాత్రమే అనుకుంటారని, కాని నిజానికి మానవునికి యొక్క అనంతమైన మేధాశక్తి, ఆత్మ శక్తిల కలయిక విజ్ఞాన శాస్త్ర ప్రకారం యోగా అంటే పరిపూర్ణ జీవన సార విధానం అని వివరించారు. దీనిలో జ్ఞానం, జ్ఞాన యోగం, తత్వ శాస్త్రం, భక్తియోగం, రాజయోగం, కర్మయోగం ఉన్నాయన్నారు. ఇవన్నీ సమతౌల్యాన్ని, ఏకత్వాన్ని తీసుకొస్తాయన్నారు. సులభమైన కష్టతరమైన శ్వాశ ప్రక్రియతో కూడుకున్నటువంటి ప్రక్రియ దీని ద్వారా శారీరక, మానసిక సమతౌల్యం ఏర్పడుతుందన్నారు. యోగా అందరికీ పనిచేస్తుందని, శారీరక ధృఢత్వాన్ని, శక్తిని పెంపొందిస్తునందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఆచార్యులు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# ఈ వారం డాక్టరేట్లు

## తత్వశాస్త్ర విభాగంలో రాపర్తి శ్రీనుకు డాక్టరేట్



**ఏయూ న్యూస్, జూలై :** ఆంధ్ర విశ్వవిద్యాలయం తత్వశాస్త్ర విభాగంలో పరిశోధక విద్యార్థి రాపర్తి శ్రీనుకు డాక్టరేట్ లభించింది. తత్వ శాస్త్ర శాఖాధిపతి ఆచార్య వి. వెంకటరావు పర్యవేక్షణలో భారతీయ తత్వశాస్త్రంలో హఠయోగ యొక్క ప్రాముఖ్యత అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను రాపర్తి శ్రీనుకు డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి రాపర్తి శ్రీనుకు డాక్టరేట్ అందజేసి, అభినందనలు తెలియజేశారు.

## ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ విభాగంలో గుడ్ల రామలక్ష్మికి డాక్టరేట్



**ఏయూ న్యూస్, జూలై :** డాక్టర్ లంకపల్లి బుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ విభాగంలో అధ్యాపకురాలిగా పనిచేస్తున్న గుడ్ల రామలక్ష్మికి డాక్టరేట్ లభించింది. ఆచార్య పి. మల్లికార్జునరావు మార్గదర్శకత్వంలో "డిజైన్ అండ్ పెర్ఫార్మెన్స్ ఎనాలసిస్ ఆఫ్ మినిఏచరైజ్‌డ్ నోవల్ ఫ్రాక్టల్ యాంటిన్నాస్ ఆఫ్ మల్టీ బ్యాండ్ అండ్ వైడ్ బ్యాండ్ క్యారక్టరిస్టిక్స్ అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను ఈమెకు డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా రామలక్ష్మిని కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ మధుకుమార్, వైస్ ప్రిన్సిపాల్ సయ్యద్ మజిబ్ రహమన్, వివిధ విభాగాల అధ్యాపకులు అభినందించారు.

# ఏయూను సందర్శించిన వైకాపా స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి



**ఏయూ న్యూస్, జూలై :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇటీవల వైఎస్ ఆర్ సిపి స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్యను నియమించారు. ఈయన రాష్ట్ర వ్యాప్తంగా యూనివర్సిటిల ను సందర్శించి, యూనివర్సిటీ విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుంటున్నారు. ఇందులో భాగంగా జూలై 14నఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఏయూలో ఉన్న దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డిని కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వీసీ పానుగంటి చైతన్యను శాలువతో సత్కరించారు. అంతకు ముందు ఆంధ్ర యూనివర్సిటీ ప్రధాన ద్వారం వద్ద వైఎస్ఆర్ సిపి స్టూడెంట్స్ యూనియన్ జిల్లా ప్రెసిడెంట్ బి కాంతారావు అధ్వర్యంలో బొకే ఇచ్చి, శాలువా కప్పి అభినందలు తెలియజేశారు. అనంతరం వైఎస ఆర్ సీపీ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి విద్యా రంగ అభివృద్ధి కి అహర్నిశలు కృషి చేస్తున్నారన న్నారు. అమ్మ ఒడి, నాడు నేడు, విద్య దీవెన, వసతి దీవెన లాంటి బృహత్తర కార్యక్రమాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. విద్య రంగ అభివృద్ధికి ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డితోనే సాధ్యమన్నారు. అనంతరం వైఎస్ఆర్ సీపీ స్టూడెంట్స్ యూనియన్ జిల్లా ప్రెసిడెంట్ బి కాంతారావు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడే వ్యక్తులకు వైఎస్ఆర్ సీపీ పార్టీలో సముచిత స్థానం ఉంటుందని, దానికీ ఉదాహరణ చైతన్య అని అన్నారు. రాష్ట అభివృద్ధి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి తోనే సాధ్యం అని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి కి, విద్యార్థులు, యువత అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమం లో వైఎస్ఆర్ సీపీ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి నాగేంద్ర, రాష్ట కార్యదర్శులు ఎం కళ్యాణ్, కె ధీరజ్, స్టూడెంట్ నాయకులూ కే సాయి కృష్ణ, హేమంత్, రామ్ కుమార్ రెడ్డి, వివేక్, పృధ్వీ, బాలాజి, సోమశేఖర్, జగన్ మాధవ్ రెడ్డి, తానొజ్ , రవి కిరణ్ మరియు ప్రొఫెసర్ షరున్ రాజు గారు, వైఎస్ఆర్సీపీ యువజన విభాగం విశాఖ నగర అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ,మరియు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



# ఘనంగా పద్మభూషణ్ డాక్టర్ కె.ఎల్.రావు జయంతి

మొదటి పేజీ తరువాయి

విభాగం ద్వారా జలవనరుల ఇంజినీరింగ్‌లో మల్టీ క్రైటీరియన్ డెసిషన్ మేకింగ్(ఎం.సి.డి.ఎం) మోడల్స్ అప్లికేషన్‌పై స్మారక వెబ్‌నార్ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.ఎల్ రావు చిత్రపటానికి ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కె.ఎల్. రావు కృషిని కొనియాడారు. ఏయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు మాట్లాడుతూ డాక్టర్ కె.ఎల్ రావును స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ ఇంజినీరింగ్ విభాగం హెచ్ఓడీ ప్రొఫెసర్ సీఎస్‌వి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ కె.ఎల్.రావు ఆనకట్టల నిర్మాణంలో కీలక పాత్ర పోషించారన్నారు. వీటిలో నాగార్జున సాగర్ డ్యామ్ కూడా ఒకటని పేర్కొన్నారు. జేఎన్‌టీయూకె. డీఈపీఏ సివిల్ ఇంజినీరింగ్ అకడమిక్ అడ్వైజర్ ప్రొఫెసర్ ఎం.ఎల్.నరసింహం మాట్లాడుతూ నీటి వనరుల ఇంజినీరింగ్, నిర్వహణ, అనేక ప్రమాణాల నిర్ణయ నమూనాల దరఖాస్తుకు సంబంధించిన అంశాలను వివరించారు. ఒక ప్రాంతం యొక్క వరద అంచనాలో ఎంఎ టిఎల్ ఎబి, మసక నెట్‌వర్క్‌ల ప్రాముఖ్యత కేస్ స్టడీ హైలేట్ చేశారు. ప్రొఫెసర్ వై. అబ్బులు వెబినార్ సమన్వయ కర్తగా వ్యవహరించారు. పలువురు అధ్యాపకులు, పరిశోధకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంఎల్ఆర్ కోర్సుతో మెరుగైన ఉపాధి అవకాశాలు




ఆంధ్ర విశ్వవిద్యాలయంలో కాలేజి ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో మెరైన్ లివింగ్ రిసోర్సెస్(ఎంఎల్ఆర్) ఒక భాగం. ఈ విభాగం 1947లో డీఎస్సీ హానర్స్‌ను కోర్సును జువాలజీ తో పాటు మెరైన్ బయాలజీ స్పెషల్ సబ్జెక్టుతో ప్రారంభమైంది. పూర్వ ఆచార్యులు దివంగత గోపాల అయ్యర్ స్థాపించారు. ఈయన హైడ్రోగ్రఫీతో పాటు సముద్ర జీవశాస్త్రం యొక్క వివిధ అంశాలలో పరిశోధన చేశారు. ఇక్కడే దివంగత ప్రొఫెసర్ సీ మహదేవన్ మెరైన్ జియాలజీలో కూడా పరిశోధన చేసిన ఘనత ఈ విభాగానికి ఉంది. 1948-49 సంవత్సరం ఎడ్యుకేషన్ కమిషన్ ఛైర్మన్‌గా వ్యవహరించిన ప్రొఫెసర్ ఎస్. రాధాకృష్ణన్ తన నివేదికలో సముద్ర శాస్త్రాలలో భోదన, పరిశోధన కేంద్రాల లో ఒకటిగా ఆంధ్ర విశ్వ విద్యాలయం సముద్ర తీరానికి సమీపంలో ఉన్న ప్రత్యేక స్థానంతో అభివృద్ధి చేయాలని, సిఫారసు చేసింది. యూఎస్ నేవీ, ఎలక్ట్రానిక్స్ ఎలక్ట్రానిక్స్ లాబొరేటరీకి చెందిన ప్రొఫెసర్ ఇ.సి.లా ఫాండ్ 1952-53 మధ్య కాలంలో ఆంధ్రా యూనివర్సిటీకి విజి టింగ్ ప్రొఫెసర్‌గా వచ్చినప్పుడు, 1955-56 మధ్యకాలంలో ఆంధ్ర విశ్వవిద్యా లయంలో సముద్ర అధ్యయనాలు ఊపం దుకున్నాయి. అప్పుడే దిశా నిర్దేశం చేయబడ్డాయి.

రెండవ ప్రణాళిక కాలంలో, యూనివర్శిటీ గ్రాంట్స్ కమీషన్ మెరైన్ బయోలాజికల్ లాబొరేటరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. తర్వాత జంతుశాస్త్ర విభాగానికి అనుబంధంగా ఉంది. భవనం ఆధునీకరించడం కోసం, లాబ్ పరికరాలు కొనుగోలుగు మరిన్ని నిధులు మంజూరు చేయబడ్డాయి. అనంతరం యూనివర్సిటీ గ్రాంట్స్ కమీ షన్ కెమిస్ట్రీ, జియాలజీ, జియోఫిజిక్స్, మెటియోరాలజీ, ఓషనోగ్రఫీ, స్టాటిస్టిక్స్ విభాగాలతో కూడిన ఇంటర్ డిసిప్లినరీ కోర్సులను అందించడానికి సముద్ర జీవన వనరుల శాఖను ప్రారంభించడానికి నిధులు మంజూరు చేసింది.

డిపార్ట్‌మెంట్ ఆఫ్ మెరైన్ లివింగ్ రిసోర్సెస్ 1976లో ఉనికిలోకి వచ్చింది. ఫౌండర్ ఫ్యాకల్టీ సభ్యులుగా ప్రొఫెసర్ ఎస్.దత్. ప్రొఫెసర్ కె.వి.రమణ మూర్తిల కృషితో డిపార్ట్‌మెంట్ ఇంటర్ డిసిప్లినరీ కోర్సు, ఎంఎస్సీ మెరైన్ సైన్స్‌తో పాటు మెరైన్ బయాలజీ స్పెషలైజేషన్‌గా కోర్సులు ఏర్పాటు చేశారు.

## విద్యార్థులకు అందుబాటులో వివిధ కోర్సులు

ఆంధ్ర విశ్వవిద్యాలయం మెరైన్ లివింగ్ రిసోర్సెస్‌లో విద్యార్థులకు వివిధ కోర్సులు అందుబాటులో ఉన్నట్లు ఆ విభాగం హెడ్ డాక్టర్ పి.జానకిరామ్ తెలిపారు. ఎంఎస్సీ మెరైనా బయాలజీ, ఫిషరీస్ -16, ఎంఎస్సీ కోస్టల్, ఆక్వా కల్చర్ అండ్ మెరైన్ బయో టెక్నాలజీ -16, ఎంఎస్సీ మెరైన్ బయో టెక్నాలజీ -16 సీట్లు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయిని తెలిపారు. విద్యార్థులు ఈ కోర్సు చేసేందుకు ఎంతో ఉత్సాహం చూపుతున్నారని, ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్న ఈ కోర్సులకు మంచి డిమాండ్ ఉందన్నారు. వీటితో పాటు, ఎంఫిల్, పీహెచ్‌డీ కూడా విద్యార్థులకు అందుబాటులో ఉందన్నారు.

విభాగం హెడ్ ఆచార్య పి.జానకి రామ్ 1987లో వారనాసి బెనారస్ హిందూ యూనివర్సిటీ ఎంఎస్సీ జువా లజీ ఫిషరీస్ స్పెషలైజేషన్‌తో నాలుగవ ర్యాంకుతో ఉత్తీర్ణులయ్యారు. 1990లో మూడువ ర్యాంకుతో ఎంటెక్ అగ్రికల్చర్ ఇంజినీరింగ్ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో పట్టా సాధించారు. పీహెచ్‌డీ 1999లో డిపార్ట్‌మెంట్ ఆఫ్ జువాలజీలో పూర్తి చేశారు. ఆంధ్ర ప్రదేశ్‌లోని ఉప్పునీటి కల్చర్ చెరువులలో పెనాయస్, మోనోడాన్, వ్యవసాయం, నీరు, నేల నాణ్యత, ఉత్పత్తి ప్రభావం యొక్క విశ్లేషణపై విజయవంతంగా పరిశోధన చేశారు. ఈ సందర్భంగా ఆంధ్ర విశ్వ విద్యాలయం నుండి డాక్టరేట్ పొందారు. యూజి, పీజి, కాలేజి లెక్చరర్‌గా 1999 నుండి 2005 వరకూ పనిచేశారు. అనంతరం పోస్ట్ డాక్టోరల్ (సీనియర్ రీసెర్చ్ అసోసియేట్ - సైంటిస్ట్ పూల్ సి.ఎస్.ఐ.ఆర్) చేశారు.

**విజయవంతంగా పలు పరిశోధన ప్రాజెక్టులు**

డీఓడి, ఒఎఎస్‌టిసీ ప్రాజెక్టు పిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ - ఏటియాలజీ ఆఫ్ మోనోడాన్ స్లో గ్రోత్ సింద్రోమ్ (ఎంఎస్‌జిఎస్) కల్చర్డ్ రొయ్యలలో అభివృద్ధి చెందుతున్న వ్యాధిపై 2008 - 2011 వరకూ రూ. 11.2 లక్షలతో ప్రాజెక్టు నిర్వహించారు.

డీఓడీ - సీఎంఎల్ఆర్ఇ ప్రాజెక్ట్ - కో-ఇన్వెస్టిగేటర్, హానికరమైన ఆల్గల్ బ్లూమ్స్- 2006- 2011 రూ. 30 లక్షలతో ప్రాజెక్టు నిర్వహించారు.

సీఎస్ఐఆర్ -ఎన్ఎంఐటీఎల్ఐ ప్రాజెక్ట్ - కో-ఇన్వెస్టిగేటర్ - మైక్రోఅల్గే నుండి జీవ ఇంధనం 2009 -12 - రూ. 225 లక్షలతో ప్రాజెక్టు నిర్వహించారు.

డీబీటీ-బిఐఎఫ్ ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ మెరైన్ బయో ఇన్ఫ ర్మేటిక్స్-2010 నుండి ఇప్పటి వరకు ప్రాజెక్టు కొనసాగుతుంది.

యూజీసీ ప్రాజెక్ట్- ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్- ఓవర్‌మాల్ట్, స్వోలెన్ హింద్ గట్ ఎస్‌హెచ్‌జి సింద్రోమ్‌లపై ప్రత్యేక ప్రాధాన్యతతో రొయ్యల హేచరీ వ్యవస్థలలో ఉద్భవిస్తున్న వ్యాధులు" అనే అంశంపై 2012-15 రూ.9.36 లక్షల తో ప్రాజెక్టు నిర్వహించారు.

యూరోపియన్ కమీషన్ యొక్క- ఎకో మెరైన్ ప్రాజెక్ట్-ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ 'వాతావరణ మార్పు మరియు ప్లాస్టిక్ వ్యర్థాల ను పారవేయడం యొక్క ప్రతికూల పరిణామాల నుండి సముద్ర పర్యావరణ వ్యవస్థలను మరియు జీవితాన్ని సంరక్షించడానికి ఒక సమగ్ర యంత్రాంగాన్ని రూపొందించడం" అనే అంశంపై 2021- 2024. రూ.1.11 కోట్లతో ప్రాజెక్టు కొనసాగుతుంది.

## సమర్ధవంతమైన పరిపాలన

ఎంఎల్ఆర్‌లో ప్రొఫెసర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న డాక్టర్ పి.జానకి రామ్ పరిపాలనలో ఎంతో సమర్ధవంతంగా పనిచేస్తున్నారు. వివిధ ప్రాజెక్టులు నిర్వహణతో పాటు విద్యార్థులకు ఉపాధి కల్పించడంలో ఆయన విభాగంలో మంచి పేరు తెచ్చుకున్నారు. విభాగంలో రీసెర్చ్ కమిటీ మెంబర్‌గాను, యూనివర్సిటీ కమిటీ ఐన డీఎస్‌టీ పర్స్ ప్రోగ్రాం, యూజీసీ, యూపీఈ ప్రోగ్రాంలో కమిటీ లో ఉన్నారు. 2015 - 17 వరకూ టీచర్స్ స్కాలర్స్ వార్డెన్‌గా పనిచేశారు. ప్రస్తుతం విభాగం హెడ్‌గా ఉన్నారు. పరిశోధనలో 20 సంవత్సరాల అనుభవంతో పాటు సముద్ర బాక్టీరియా, సూడోమోనాస్, ఎరుగినోసా, (పి.ఐ.సి-4) బాసిలస్ సేరియస్ యొక్క కొత్త జాతులు వేరు చేయబడి జెన్‌బ్యాంకు యాక్సిస్ నెంబర్లు సమర్పించబడ్డాయి. 8 మంది పరిశోధకులకు మార్గదర్శకులుగా వ్యవహరించారు. రీసెర్చ్ జర్నల్స్ ఐజేఎఫ్ జర్నల్ ఆఫ్ ఫిసరీస్ జీవితకాల సభ్యత్వం కలిగి ఉన్నారు. అలాగే ఆసియన్ ఫిసరీస్ సొసైటీ ఇండియన్ ఫిసరీస్ అసోసియేషన్, ఇండియన్ సైన్స్ కాంగ్రెస్‌లలో సభ్యత్వం కలిగి ఉన్నారు. అంతర్జాతీయ సదస్సులు జాతీయ సదస్సులలో పాల్గొని పలు పేపర్లు ప్రెజెంటేషన్ చేశారు. మిశ్రమ ఇన్‌ఫెక్షన్, ఉదర విభాగం వైకల్య వ్యాది, ఇన్ కల్చర్డ్ లిటోపెనియాస్, ఒన్నామి, ఇస్టోఫాదలాజికల్ అండ్ బాక్టీరియా లాజికల్ స్టడీస్, రెండవ గ్లోబల్ సమ్మిట్ ఆన్ ఆక్వా కల్చర్ అండ్ ఫిసరీస్, మలేషియాలో 2016లో పేపర్ ప్రెజెంట్ చేశారు. ఇబ్రియో ఎస్‌పిపిపై ప్రయోగాత్మక అధ్యయానలను విశాఖ పట్నం సమీపంలోని కల్చర్ పాండ్లు, హేచరీలలో సేకరించిన పెనాయస్ మోనోడాన్ పై పేపరు పబ్లిష్ చేశారు. భారతదేశం ఆసియా పసిఫిక్ ఆక్వాకల్చర్ బ్యాంకాక్ శీర్షిక ప్రెజెంట్ చేశారు.



## హాజరైన జాతీయ సదస్సులు

లక్నోలో జరిగిన పదవ ఇండియన్ ఫిసరీస్ అండ్ ఆక్వా కల్చర్ ఫోరమ్ 2014లో లిటో ఫెనియస్ వన్నామి పోస్టు లార్వా యొక్క ఓవర్‌మాల్ట్ సాల్వెన్‌హింద్ గట్(ఎస్‌హెచ్‌జి) సింద్రోములపై మెక్రో బయాలాజికల్ హిస్టోపాథాలజికల్ స్టడీస్ పేరుతో పేపర్ ప్రెజెంట్ చేశారు. 9వ ఇండియన్ ఫిషరీస్ ఫోరమ్, చెన్నై 2011 లో మోనోడాన్ స్లోగ్రోత్ (ఎం.ఎస్. జి.ఎస్) యొక్క హిస్టోపాథ లాజికల్ మరియు బ్యాక్టీరియాలాజికల్ స్టడీస్ అనే పేపర్ రొయ్యలను ప్రభావింత చేసింది. అలాగే పలు చర్చలకు ఆహ్వానించబడ్డారు.

మాలిక్యులర్ ఇమ్యునాలజీ ఆఫ్ ఫిష్ అండ్ షెల్ ఫిష్, సీఐఎస్ఎఫ్ ముంబై 15-03-2017 నుండి 24-03-2017 వరకు.

మాలిక్యులర్, నానోటెక్నాలజికల్, ఇమ్యునోలాజికల్ డయాగ్నోస్టిక్స్ ఫిషరీస్ మరియు ఆక్వాకల్చర్, సీఐఎఫ్ఇ ముంబై, 25-02-2015 నుండి 17-03-2015 వరకు. వ్యవసాయంలో ప్రాథమిక, వ్యూహాత్మక మరియు సరిహద్దు అప్లికేషన్ పరిశోధన (ఎన్ఎఫ్‌బిఎస్ఎఫ్ఎఆర్ఎ) ఎన్ఎఎఆర్ఎం హైదరాబాద్ 12-13 ఆగస్టు 2013న జాతీయ నిధిపై అవగాహన పెంపొందించడం మరియు సున్నితత్వ వర్క్‌షాప్

శాస్త్రీయ పరిశోధకుల కోసం ఎలక్ట్రాన్ మైక్రోస్కోపీలో జాతీయ శిక్షణ కార్యక్రమం, ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, న్యూ ఢిల్లీ 26 అక్టోబర్ - 7 నవంబర్ 2009

జీవశాస్త్రంలో బయోఇన్ఫర్మేటిక్స్ సూత్రాలు మరియు అప్లికేషన్లు, బయో ఇన్ఫర్మేటిక్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీ, డిపార్ట్‌మెంట్ ఎంఎల్ఆర్ ఏయూ 14-15 నవంబర్ 2009

ఫిషరీ మరియు ఆక్వాకల్చర్ అధికారులు మరియు ఉపాధ్యాయుల కోసం ఇంజనీరింగ్ ఓరియంటేషన్ కోర్సు, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఖరగ్‌పూర్ 2-12 సెప్టెంబర్ 2008

యూజీసీ ప్రాయోజిత ఓరియంటేషన్ కోర్సు, యూజీసీ అకడమిక్ స్టాఫ్ కాలేజ్, 15-04-08 నుండి 12-05-2008 వరకు, యూజీసి ప్రాయోజిత రిఫ్రెషర్ కోర్సు, యూజీసీ అకడమిక్ స్టాఫ్ కాలేజ్, ఆంధ్రా యూనివర్సిటీ విశాఖపట్నం 12-11-2007 నుండి 2-12-2007 వరకు, రీకాంబినెంట్ డీఎన్ఎ టెక్నాలజీ - బయోటెక్నాలజీ బోధన మరియు పరిశోధన కోసం కేంద్ర సౌకర్యం, మధురై 4- 16 జూన్ 2001

ఆక్వాటిక్ మైక్రోబయాలజీ, సీఐఎఫ్ఎ, భువనేశ్వర్ 17-05-1994 నుండి 23-05-1994 వరకు.

చేపల వ్యాధులు మరియు వాటి నిర్ధారణ, సీఐఎఫ్ఎ, భువనేశ్వర్ 22-11-1993 నుండి 29-11-1993 వరకూ అలాగే వీటితో పాటు 16 అంతర్జాతీయ సదస్సుల్లోనూ 9 జాతీయ సదస్సుల్లోనూ పరిశోధనకు సంబంధించిన పేపర్లు ముద్రితమయ్యాయి. ప్రతిభకు ఎల్లప్పుడూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి గుర్తింపు ఇస్తారని, ఎంఎల్ఆర్ ప్రొఫెసర్ ఆచార్య పి.జానకిరామ్ పేర్కొన్నారు. వైస్ ఛాన్సలర్ కనుసన్నలలో మెలిగితేనే గుర్తిస్తారన్నది పొరపాటని, అప్పగించిన పని చిత్తశుద్ధితో పూర్తి చేయడం, చేసే పనిలో క్రమశిక్షణ, నిబద్ధత ఆకాడమిక్ కలిగి ఉన్న వారెవరినైనా వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి గుర్తించి, వారికి సుముచిత స్థానం కల్పిస్తారన్నారు. ఈ సందర్భంగా తనకు పదోన్నతి కల్పించిన సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.



# జనాభా నియంత్రణపై దృష్టిసారించాలి



-జనాభాకు అనుగుణంగా మౌళిక వసతుల కల్పన జరగాలి
ప్రపంచ జనాభా దినోత్సవ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత



**ఏయూ న్యూస్, జూలై :** జనాభా నియంత్రణపై దృష్టిసారిం చాల్సిన అవసరం ఉందని ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత అన్నారు. సోమవారం ఉదయం ఏయూ టిఎల్ఎన్ సభామందిరంలో ఏయూ జనాభా అధ్యయన కేంద్రం, స్టాటస్టిక్స్ విభాగం, లయన్స్‌క్లబ్, శ్రీ సాయి లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్తగా నిర్వహించిన ప్రపంచ జనాభాదినోత్సవ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనాభా సంఖ్య ఆధారంగా వసతుల కల్పన చేయడం ఎంతో అవసంమన్నారు. త్వరలో ప్రపంచ జనాభా 8 బిలియన్లకు చేరుకుంటుందన్నారు. బాల్య వివాహాల నివారణ, లింగ వివక్షత నిర్మూలనకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ జనాభా అధికంగా వృద్ధి చెందడం కొన్ని సమస్యలకు దారితీస్తుందన్నారు. సహజ వనరులు తగ్గిపోతాయన్నారు. ఉపాధి అవకాశాల కల్పన, మెరుగైన జీవనం అందించడం, వలసలు నియంత్రణ ఎంతో ప్రధానమన్నారు. ఏయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశ జనాభాను మానవ వనరులుగా మార్చు చేసుకోవాలని సూచించారు. దేశ సంపదగా నిలుస్తున్న యువతకు తగిన మార్గదర్శకం అందించడం ఎంతో అవసరమన్నారు. విద్య, వైద్య వసతులు విరివిగా పెంచాలన్నారు. జనాభా అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య బి.మునిస్వామి మాట్లాడుతూ జనాభా పెరుగుదల పర్యవసానాలను యువతకు తెలియజేయడం జరుగుతోందన్నారు. జనాభా సంఖ్యకు అనుగుణంగా వనరుల కల్పన సాధ్యపడుతుందన్నారు. దేశ వ్యాప్తంగా 18 జనాభా అధ్యయన కేంద్రాలు పనిచేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రతినిధి ఆచార్య ఎన్.వి.ఎస్ దుర్గా ప్రసాదరావు ప్రసంగించారు. కార్యక్రమంలో దూరవిద్య సంచాలకులు ఆచార్య కె.విశ్వేస్వరరావు, సీడీసీ డీన్ ఆచార్య ఎన్.సత్యనారాయణ, పలువురు ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు. జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు.

## జనాభా నియంత్రణపై వ్యక్తృత్వ పోటీలు



ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్ర విశ్వవిద్యాలయ జనాభా అధ్యయన కేంద్రం, స్టాటిస్టిక్స్ విభాగం మరియు శ్రీ సాయి లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ,విశాఖ లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యం లో డిగ్రీ మరియు పీజీ విద్యార్థులకు" జనాభా పెరుగుదల ఒక వరమా శాపమా " అనే అంశం పై నిర్వహించబడిన వక్తృత్వ పోటీలో ఆంధ్ర విశ్వవిద్యాలయ తెలుగు విభాగం లో పిజి మొదటి సంవత్సరం విద్యార్థిని తాడ్డి ఉదయలక్ష్మి కి తృతీయ స్థానం లభించింది.తాడ్డి ఉదయలక్ష్మి కి ఆంధ్ర విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి కృష్ణ మోహన్ మరియు రెక్టర్ ఆచార్య కె సమత గార్ల సమక్షం లో బహుమతిని అందజేశారు .వక్తృత్వ పోటీలో తృతీయ బహుమతిని అందుకున్న తాడ్డి ఉదయలక్ష్మి ని తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు తెలుగు ఆచార్యులు డా ఏ సీతా రత్నం, డా ఏ ఈశ్వరమ్మ, డా బూసి వెంకట స్వామి, డా కె రత్నశేఖర్, డా పి లావణ్య, శ్రీ ఏ వెంకటేశ్వర్లు (యోగి ) స్నాతకోత్తర విద్యార్థులు జి బాబ్జీ, రామకృష్ణ, సింహాచలం, రేవతి ,వరలక్ష్మి అభినందనలు తెలియజేసారు.



## ఏయూలో పనిచేయడం గర్వకారణం

-వృత్తిని దైవంగా భావించి విధులు నిర్వహించండి రెక్టార్ ఆచార్య కె.సమత



**ఏయూ న్యూస్, జూలై :** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో చేయడం గర్వకారణంగా నిలుస్తుందని ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత అన్నారు. ఏయూలో ఇటీవల కారుణ్య నియామకాలలోఉద్యోగాలు సాధించిన 58 మంది ఉద్యోగులకు ప్రత్యేక శిక్షణ తరగతులను ఆమె సోమవారం హెచ్ఆర్‌డిసి కేంద్రంలో ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ వృత్తిని దైవంగా భావించి విధినిర్వహణ చేయాలన్నారు. వృత్తిలో రాణించడానికి అవసరమైన నైపుణ్యాలను శిక్షణలో నిపుణులు అదించడం జరుగుతుందన్నారు. ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ మీ పూర్తిసామర్థ్యాలను ప్రస్ఫుటం చేస్తూ పనిచేయాలని సూచించారు. శతాబ్ధం దిశగా పయనిస్తున్న ఏయూలో పనిచేయడం ఎంతో గర్వకారణమన్నారు. ఆంగ్లభాష పరిజ్ఞానం మెరుగుపరచుకోవాలని సూచించారు. నిరంతరం సాధన చేస్తే దేన్నయినా సాధించడం జరుగుతుందన్నారు. విశ్వవిద్యాలయం విధులపై అవగాహన కలిగి ఉండాలన్నారు.ఐదురోజుల శిక్షణ తరగతుల ప్రాదాన్యత విధానాన్ని హెచ్ఆర్‌డిసి సంచాలకులు ఆచార్య ఎన్ఎడి పాల్ వివరించారు.



## గాంధియన్ స్టడీ సెంటర్‌ను సందర్శించిన ప్రఖ్యాత పునరుత్పత్తి పరిశోధకుడు డాక్టర్ రామరాజు

ఏయూ న్యూస్, జూలై : కృష్ణ ఐవిఎఫ్ క్లినిక్ డైరెక్టర్ మరియు ప్రపంచ ప్రఖ్యాత పునరుత్పత్తి పరిశోధకుడు డాక్టర్ జి ఎ రామరాజు జూలై 14న ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని గాంధీయన్ స్టడీస్ సెంటర్‌ను సందర్శించారు. కేంద్రం చేస్తున్న కార్యక్రమాలపై డాక్టర్ రామరాజు హర్షం వ్యక్తం చేశారు. మానవుల శ్రేయస్సు మరియు శ్రేయస్సు కోసం మహాత్మా గాంధీ సహజ వైద్యం మరియు సంపూర్ణ ఔషధ పద్ధతులను ప్రోత్సహించారని ఆయన అన్నారు. కేంద్రానికి తన మద్దతు తెలిపారు. దీనికి డైరెక్టర్‌గా డాక్టర్ చల్లా రామకృష్ణను నియమించినందుకు ప్రొఫెసర్ పివిజిడి ప్రసాద్ రెడ్డికి డాక్టర్ రామరాజు కృతజ్ఞతలు తెలిపారు. గాంధేయ అధ్యయన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ కేంద్రం నిర్వహిస్తున్న వివిధ శిక్షణ కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సాఫ్ట్ స్కిల్ శిక్షకుడు డాక్టర్ చల్లా కృష్ణవీర్ పాల్గొన్నారు.

## ఏపీ ఆక్టా ఛైర్మన్‌గా ఆచార్య పుల్లారావు



ఏయూ న్యూస్, జూలై : ఆక్టా (ఎసిటిఏఏపి) ఛైర్మన్‌గా ఆచార్య ఎస్. పుల్లారావు ఎన్నికయ్యారు. విజయవాడ ఆంధ్రా లయోలా కళాశాలలో జరిగిన ఆంధ్ర ప్రదేశ్ అనుబంధ కళాశాలల అధ్యాపక సంఘం సర్వసభ్య సమావేశంలో జరిగిన ఎన్నికల్లో ఆచార్య పుల్లారావు ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆక్టా సర్వసంఘ సభ్యులకు ఆచార్య పుల్లారావు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా పొలిటికల్ సైన్స్ అండ్

# పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ వ్యవస్థాపక దినోత్సవం



ఏయూ న్యూస్, జూలై : ఆంధ్రా యూనివర్సిటీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా "భారతదేశంలో 75 సంవత్సరాల స్వరాజ్యం" గురించి చర్చించారు. ఈ సమావేశానికి స్థానిక శాఖ చైర్మన్ ప్రొఫెసర్ ఇ.ఎ. నారాయణ అధ్యక్షత వహించి శాఖ కార్యకలాపాలను, దాని ఔన్నత్యాన్ని గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం మాజీ వీసీ ప్రొఫెసర్ ఆర్.సుదర్శనరావు మాట్లాడుతూ 1947లో స్వాతంత్ర్యం వచ్చిన ఇతర దేశాలతో పోలిస్తే మన దేశం చాలా అభివృద్ధి చెందిందన్నారు. సమ్మిళిత విధానంతో భారతదేశం మంచి పార్లమెంటరీ వ్యవస్థను కలిగి ఉందని ఆయన వివరించారు, భారతదేశంలో, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి విజయవంతంగా ఎన్నికలను నిర్వహిస్తున్నామన్నారు. భారతదేశం ప్రణాళికా బద్ధమైన ఆర్థిక విధానాన్ని అవలంబించిందని, మనం వెనుకబడిన ఆర్థిక వ్యవస్థ నుండి ముఖ్యంగా సరళీకరణ కాలం నుండి అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా మారామని ఆయన అన్నారు. ప్రస్తుతం సేవా రంగం, పరిశ్రమ, వ్యవసాయ రంగాల వంటి ఇతర రంగాలలో 55% భాగస్వామ్యం కలిగి ఉందన్నారు. ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ కె. శ్రీరామమూర్తి మాట్లాడుతూ బలమైన ఆర్థిక పునాది, ప్రజాస్వామ్య సూత్రాల కారణంగా రాబోయే కాలంలో భారతదేశం ప్రపంచంలోనే శక్తివంతమైన దేశంగా ఆవిర్భవించబోతోందని పేర్కొన్నారు. భారతదేశంలో డిజిటలైజేషన్ ప్రక్రియ అనేది మన ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి, పౌరుల జీవన నాణ్యతను మెరుగుపరచడానికి విప్లవాత్మక ఉద్యమం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఐపీఏ జీవితకాల సభ్యుడు, అతిథి అధ్యాపకులు డాక్టర్ వి.హరిబాబు, సెక్రటరీ ప్రొఫెసర్ ఎన్.సాంబశివరావు, ఏయూ వివిధ విభాగాల ఆచార్యులు పరిశోధకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# డేటా క్వాలిటీపై లెక్చర్ నిర్వహణ

ఏయూ న్యూస్, జూలై : ఆంధ్ర విశ్వవిద్యాలయం స్టాటిస్టిక్స్ విభాగం విద్యార్థులకు "సర్వేలో డాటా నాణ్యత కోసం జాతీయ మార్గదర్శకాలు" (నేషనల్ గైడ్లెన్స్ ఫర్ డాటా క్వాలిటీ ఇన్ సర్వే) అనే అంశంపై ఉపన్యాస కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్. యం. విష్ణువర్ధనరావు, డైరెక్టర్, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ స్టాటస్టిక్స్ (నిమ్స్), ఐ.సి.ఎం.ఆర్., న్యూఢిల్లీ వారు డాటా క్వాలిటీలో గల వివిధ అంశాలు పై విద్యార్థులకు ఉపన్యాసం ఇచ్చారు. వారి ప్రసంగం ముఖ్యంగా డేటా క్వాలిటీ మానిటరింగ్ ప్రాథమిక సూత్రాలు, విలువలు, పరిశోధన నమూనా – శాంప్లింగ్, సర్వే టూల్స్, డాటా కలెక్షన్ లో ఇమిడి ఉన్న వివిధ టూల్స్, మానిటరింగ్ మరియు డాక్యుమెంటేషన్, డాటా క్వాలిటీ సర్వేలు మరియు మిషన్ లెర్నింగ్ యొక్క ఉపయోగాలు తదితర అంశాలను గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం నిర్వాహకులు స్టాటిస్టిక్స్ విభాగాధిపతి, డైరెక్టర్, పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ ఆచార్య బి. మునిస్వామి మాట్లాడుతూ పీ.జీ. అనంతరం స్టాటిస్టిసియన్ గా, డేటా సైన్స్ అనలిస్టుగా స్థిరపడాలనుకునే విద్యార్థులకు ఈ డాటా క్వాలిటీ అనే అంశం అత్యంత ముఖ్యమైనదిగా పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులకు గల వివిధ సందేహాలను నివృత్తి చేయడం జరిగింది.







# విద్యార్థులు అద్భుతాలు సృష్టించాలి

## ఏపీ హైకోర్టు జడ్జి డీవీఎస్ఎస్ సోమయాజులు

## ఘనంగా గాయత్రీ విద్యా పరిషత్ 10 వ గ్రాడ్యుయేషన్ డే

**ఏయూ న్యూస్, జూలై :** విద్యార్థులు క్రమశిక్షణ కలిగి విద్యను గాయత్రి విద్యా పరిషత్ అందిస్తుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని అద్భుతాలు సృష్టించాలని ఏపీ హైకోర్టు జడ్జి డీవీఎస్ఎస్ సోమయాజులు పేర్కొన్నారు. జూలై 9న రుషికొండ గాయత్రి విద్యా పరిషత్ డిగ్రీ, పీజీ కళాశాల (అటానమస్) ఆడిటోరియంలో 10వ గ్రాడ్యుయేషన్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి మాట్లాడుతూ మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చిన స్టీవ్ జాబ్స్ అద్భుతాలు సృష్టించారన్నారు. ఎప్పటికప్పుడు కొత్త విషయాలు నేర్చుకోవాలని సూచించారు. పర్వతాల్లో సుస్థిరత్వాన్ని, సముద్రంలో గంభీరాన్ని యువత కలిగి ఉండాలన్నారు. అనంతరం పాఠశాల సెక్రటరీ కరెస్పాండెంట్ ఆచార్య పి. సోమరాజు ప్రసంగించారు. ఈ సందర్భంగా "నిత్య జీవితంలో సత్య ధర్మాలు పాటిస్తూ, ఆదర్శపౌరులుగా ఉంటామని, విధి నిర్వహణ బాధ్యతయుంగా చేస్తూ వృత్తికి సంబంధించిన పవిత్రత, గౌరవాలను పరిరక్షిస్తామని" ప్రతిజ్ఞ చేయించారు. 2019, 2020 విద్యా సంవత్సరంలో డిగ్రీలు, పీజీలు పొందిన 2275 మందికి ఈ దశమ స్నాతకోత్సవంలో పట్టాలు అందజేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య కె.మురళీ సోమేశ్వరరావు తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 19 మందికి ముఖ్య అతిథి చేతులమీదుగా పట్టాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ఐ.ఎస్.పల్లవి, ఆచార్య పి.వి.శర్మ, డి.వి.ఎస్. కామేశ్వరరావు, ఆచార్య ప్రగడ రాజగణపతి, ఆచార్య బి.వి.రమణమూర్తి బార్ కౌన్సిల్ న్యాయవాదులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.







# పరస్పర సహకారంతో ముందుకు సాగుదాం

## ఆస్ట్రేలియా మినిస్టర్ ఫర్ లోకల్ గవర్నమెంట్ డేవిడ్ టెంపుల్ మేన్

▶▶ మొదటి పేజీ తరువాయి

ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య కె.హేమ చంద్రారెడ్డి, ఏయూ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డేవిడ్ టెంపుల్‌మేన్ మాట్లాడుతూ వెస్టర్న్ ఆస్ట్రేలియాలో ఎంతో ప్రాముఖ్యత కలిగిన విశ్వవిద్యాలయాలు ఉన్నాయన్నారు. అభ్యసన ప్రయానం ఎంతో ఆనందదాయకంగా సాగాల్సిన అవసరం ఉందన్నారు. అధ్యాపక వృత్తి ఎంతో ఉత్కృష్టమైనదన్నారు.

వెస్టర్న్ ఆస్ట్రేలియా వీసీ డాక్టర్ అమిత్ మాట్లాడుతూ రెండు రాష్ట్రాల మధ్య భాగస్వామ్యాన్ని కోరుకుంటున్నామన్నారు. విస్తృతమైన, బలమైన భాగస్వామ్యాన్ని ఏయూతో ఏర్పరచుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏయూలో ఆస్ట్రేలియా సెంటర్ ఏర్పాటు చేయడం ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. బ్లెండెడ్ ప్రోగ్రాముల నిర్వహణ, స్కాలర్‌షిప్‌లపై విద్యార్థులను ఉన్నత విద్యకు పంపడం వంటి కార్యక్రమాలను



స్వాగతిస్తామన్నారు. ఆస్ట్రేలియాలో నాణ్యమైన, బద్రమైన, బహుళ సంస్కృతుల మిళితమైన విద్యా విధానం అందుబాటులో ఉందన్నారు.

ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ఇంక్యుబేషన్, స్టార్టప్ రంగాలలో రెండు విశ్వవిద్యాలయాలు కలసి పనిచేయాలని స్వాగతించారు. సంయుక్తంగా ప్రత్యేక కోర్సుల నిర్వహణ, డ్యూయల్ డిగ్రీలు అందించే దిశగా ప్రతిపాదన చేసారు. ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రారెడ్డి మాట్లాడుతూ భారతీయ విద్యార్థుల నిబద్ధత, కమ్యూనికేషన్ స్కిల్స్, ప్రవర్తన, జ్ఞానం వారికి విదేశాలలో ప్రత్యేక గుర్తింపును అందిస్తోందన్నారు.

అనంతరం ఏయూలోని అమెరికన్ కార్నర్, జపాన్ ఇన్ఫర్మేషన్ సెంటర్, ఏయూ ఇంక్యుబేషన్ సెంటర్, ఫార్మ టెస్టింగ్ ల్యాబ్‌లను సందర్శించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, పాలక మండలి సభ్యులు ఆచార్య జేమ్స్ స్టీఫెన్, ప్రిన్సిపాల్స్ ఆచార్య పి.రాజేంద్ర కర్మార్కర్, ఎస్.కెభట్టి, డీన్‌లు ఎన్.కిషోర్ బాబు, కె.వెంకట రావు, డాక్టర్ చల్లా రామకృష్ణ, ఆచార్య ఎన్.విజయ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆస్ట్రేలియా ప్రతినిధులను ఏయూ తరపున సత్కరించారు.







## బీ ఫార్మసీ 8వ సెమిస్టర్ ఫలితాలు విడుదల

విశ్వవిద్యాలయంలో ఏప్రిల్ 2022 లో నిర్వహించిన బి.ఫార్మసి ఎనిమి దవ సెమిస్టర్ ఎ4-2 రెగ్యులర్, సప్లిమెంటరీ పరీక్షలు ఏయూ వెబ్సైట్లో విద్యార్థుల కు ఫలితాలు అందుబాటు లో ఉంచినట్లు ఏయూ ఎగ్జామినేషన్ విభాగం అధికార్లు ప్రకటించారు . ఎం.ఎ తెలుగు నాల్గవ సెమిస్టర్ ఎ 2-2 రెగ్యులర్ పరీక్షలు ఏప్రిల్ ఎ 2022 లో నిర్వహిం చారు . ఈ ఫలితాలు కూడా వెబ్సైట్లో ఉంచామన్నారు. బి.ఎఫ్.ఎ ఆరవ సెమస్జిర్ రెగ్యులర్ ఎ3-2 ఫ లితాలు, ఎం . ఎస్సీ హోమ్ సైన్స్ నాల్గవ సెమిస్టర్ 22 రెగ్యులర్ పరీక్షల ఫలితాలు, ఎం. ఎస్సీ దరఖాస్తు చేసిన 14 జియాలజీ నాల్గవ సెమిస్టర్ ఎ 2-2 రెగ్యులర్ పరీక్షలు ఏప్రిల్ జరిగిన ఫలితా లు, ఎం.ఎస్సీ జియాలజీ ఆరవ సెమిస్టర్ 3-2 రెగ్యులర్ పరీక్షలు ఏప్రిల్ 2022 నిర్వహించిన పరీక్ష ఫళితాలు ఎ 2 కూడా వెల్లడించారు. ఎం.స్సీ జియో గ్రఫీ మొదటి సెమసిర్ 1-1 రెగ్యులర్ పరీక్ష ఫలితాలు, ఎం . ఎస్సీ సైకాలజీ మొదటి సెమిస్టర్ 1-1 రెగ్యులర్ పరీక్షలు, ఎం.స్సీ సైకాలజీ మొదటి సెమిస్టర్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు ఏయూ వెబ్సైట్లో అప్లోడ్ చె సినట్లు అధికార్లు ప్రకటించారు .

## సోషల్ మీడియా, డిజిటల్ మార్కెటింగ్ టెక్నాలజీని నేర్చుకోవాలి

**ఏయూ న్యూస్, జూలై :** విద్యార్థులు సోషల్ మీడియా, డిజిటల్ మార్కెటింగ్ టెక్నాలజీని నేర్చుకోవాలని సోషల్ మీడియా కార్యకర్త శ్రీ కె. నవీన్ చంద్ర అన్నారు. జూలై 16న ఆంధ్రా యూనివర్శిటీ గాంధీయన్ స్టడీస్ సెంటర్ ఆధ్వర్యంలో సోషల్ మీడియా, డిజిటల్ మార్కెటింగ్‌పై ఆయన ప్రసంగించారు. ప్రపంచ సవాళ్లను ఎదుర్కొనేందుకు విద్యార్థులు సోషల్ మీడియా మరియు డిజిటల్ మార్కెటింగ్ టెక్నాలజీని నేర్చుకోవాలన్నారు. గాంధీజీ స్టడీస్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ చల్లా రామకృష్ణ మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల్లో పెరుగుతున్న



సాంకేతిక అభివృద్ధిపై వివరించారు. సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ డాక్టర్ కృష్ణవీర్ అభిషేక్ అతిథిని పరిచయం చేశారు.

## భాష ఆయుధం కావాలి

### ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత



**ఏయూ న్యూస్ , జూలై :** భాష బలమైన ఆయుధంగా నిలుస్తుందని ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత అన్నారు. జూలై14 సాయంత్రం ఏయూ హెచ్ఆర్‌డిసి కేంద్రంలో నిర్వహించిన డిగ్రీ కళాశాలల అధ్యాపకులకు ఫ్యాకల్టీ ఇండక్షన్ ప్రోగ్రాంను ఆమె ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ శారీరక, మానసిక ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలన్నారు. ఆచార్యుల ధృక్పధాలలో మార్పు రావడం ఎంతో అవసరమన్నారు. భాష ప్రభావవంతమైన మాధ్యమంగా నిలుస్తుందని, దీనిని ఉపయుక్తంగా నిలుపుకుంటూ యువతను తీర్చిదిద్దాలని సూచించారు. శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకుని, దీని ఫలితాలను విద్యార్థులకు అందించాలని చెప్పారు. కేంద్రం సంచాలకులు ఆచార్య ఎన్.ఏ.డి పాల్ మాట్లాడుతూ బోధన ఏ విధంగా చేయాలో నిపుణులు




తెలియజేస్తారన్నారు. శక్తివంతమైన యువతను తీర్చిదిద్దే బాధ్యత మీపై ఉందన్నారు. అనంతరం ఆచార్య సమతను సత్కరించారు.

# ఉత్సాహంగా టార్గెట్ బాల్ జట్ల ఎంపిక ప్రక్రియ ప్రారంభం









ఏయూ న్యూస్, జూలై : ఏయూ ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్శిటి కి వెళ్లే పురుషులు , మహిళల టార్గెట్ బాల్ జట్టు ఎంపిక ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంటర్ యూనివర్శిటి కి వెళ్లే పురుషులు, మహిళల టార్గెట్బాల్ జట్టు ఎంపిక గురువారం ఏయూ గోల్డెన్ జూబ్లీ క్రీడా మైధానంలో జరిగాయి. ఈ ఎంపికను ఏయూ రెక్టార్ ఆచార్య కె. సమత ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం మహిళలు, పురుషుల టార్గెట్ బాల్ క్రీడాకారులను పరిచయ కార్యక్రమంతోపాటు, బాల్ త్రో చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఎంతో ఉత్సాహంగా టార్గెట్బాల్ ఎంపికలో పాల్గొనడం పట్ల అభినందించారు. ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్స్ డైరెక్టర్ ఆచార్య ఎన్ . విజయమోహన్ మాట్లాడుతూ పురుషుల విభాగంలో ఆంధ్రవిశ్వవిద్యాలయం ఎఫిలియేషన్ కళాశాలల చెందిన విద్యార్థులు యూనివర్శిటి టార్గె ట్ బాల్ జట్టు ఎంపికలో పాల్గొన్నారన్నారు. పురుషుల విభాగం లో 40 మంది, మహిళలు విభాగంలో 18 మంది పాల్గొన్నారన్నారు. ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్శిటీ టార్గెట్ బాల్ పురుషులు, మహిళలు పోటీలు చెన్నై సవితా యూనివర్శిటీ పోటీల్లో జరుగుతాయన్నా రు. జూలై 20 నుంచి 23 వరకూ ఈపోటీలు ఎ 1( 1) జరగుతాయన్నారు. ఏయూ వ్యాయామ విద్యా విభాగం హెడ్ డాక్టర్ ఎ.పల్లవి, డాక్టర్ జయలక్ష్మి, డాక్టర్ వాసుదేవ రాజు, డాక్టర్ వి.ఎస్. కృష్ణ కళాశాల వ్యాయామ విద్యా విభాగం హెడ్ డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ ఎల్బి కళాశాల వ్యాయామ విద్యా విభాగం హెడ్ డాక్టర్ వై . శ్రీనివాసరావు, మిసెస్ ఎవిఎన్ కళాశాల పిడి గోపీకృష్ణ, సమతా కళాశాల పిడి వెంకటేశ్వరరావు, టార్గెట్బాల్ అసోసియేషన్ ప్రతినిధి రమేష్ గాయత్రి కళాశాల పిడి కిశోర్ కోచ్లు, వివిధ కళాశాల వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్లు పాల్గొన్నారు







Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422